31 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 64 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ కాంగ్రెస్...

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి...
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే పాయల్ సమక్షంలో బీజేపీలో చేరిన మాజీ ఎంపీటీసీ

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

- కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):** రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల

## ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

- గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):** పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం






**నేలకొండపల్లి, వెలుతురు జూలై 30:** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ

# రష్యాలో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
- సునామీ హెచ్చరికల జారీ
- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

**మాస్కో,జూలై30( వెలుతురు):** రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర





## రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

- జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం
- ప్రజలను అప్రమత్తం చేసిన ఆయా దేశాలు
- సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు
- చైనాలోనూ వాతావరణ బీభత్సం..భారీగా వర్షాలు

ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో

## సునామి హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

- అమెరికా తీర ప్రాంత ప్రజలకు హెచ్చరికలు
- స్థానిక అధికారుల సూచనలు పాటించాలని ఆదేశం
- ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్న ట్రంప్



## జోగులాంబ టెంపుల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలి

- రూ. 382.5 కోట్లతో ఆలయం సమూల అభివృద్ధి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం
- జోగులాంబ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం



**హైదరాబాద్ వెలుతురు జూలై 30:** అలంపూర్ జోగులాంబ టెంపుల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జోగులాంబ ఆలయ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకటరావు, తెలంగాణ ధార్మిక్ అడ్వజర్ గోవింద హరి తదితరులు

## రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

- సవాళ్లు కాదు..యూరియా సరఫరా తెలుసుకోండి
- రామచంద్రరావుకు మంత్రి తుమ్మల హితవు



**హైదరాబాద్, జూలై30 (వెలుతురు):** రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరి మారడం

## గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

- సమస్యలపై చిత్తశుద్ధి లేని సిఎం రేవంత్ రెడ్డి
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):** తెలంగాణలోని గురుకుల పాఠశాలల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ మంత్రి నిరంజన్

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు

- వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు
- పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి
- సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు

**అమరావతి,జూలై30( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్,



## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

- నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం



**శ్రీహరికోట, జూలై30( వెలుతురు):** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ' నిస్సార్ ' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జిఎస్ఎల్వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు

(మొదటి పేజీ తరువాయి..)

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

ఉచిత గృహ విద్యుత్, స్కూళ్లు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇప్పుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు దీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ-ంలాంట్ల ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## జోగులాంబ టెంపుల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ జోగులాంబ ఆలయాల అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు వివరించారు. కృష్ణ - తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో జోగులాంబ శక్తి పీఠం ఉందని. ఈ టెంపుల్ ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో భక్తులు, సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలోనే వచ్చినా... ఆ మేరకు నిర్మాణ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెంపుల్‌ను మూడు విడతల్లో అభివృద్ధి చేస్తున్నామని, మొత్తం రూ. 382.5 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్టు వివరించారు.

## రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

లేదని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడు తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియ కుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటు-న్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు- తుమ్మల పేర్కొన్నారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని సూచన చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం స్లపై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

## గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాలను వెంటాడుతున్న సమస్యలు, విద్యార్థుల నిరసనలపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవిష్యత్ రోడ్డెక్కిందని సీఎం రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కారు. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్లెక్కుతున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల జిల్లా అలంపూర్ మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తాగునీరు రాక ఉప్పు నీరు తాగుతున్నామని, పురుగుల అన్నం తింటు-న్నామని, మరుగుదొడ్లు సరిగ్గా లేక బహిర్భూమికి పంట పొలాల్లోకి వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం బడిపిల్లల పాదయాత్రను కూడా బెదిరించి విద్యార్థులను డీసీఎంలో ఎక్కించి వెనక్కి తీసుకెళ్లడం కాంగ్రెస్ సర్కార్ నిర్బంధానికి నిదర్శనం. సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసింది అని నిప్పులు చెరిగారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలో గురుకుల విద్యార్థులు 150 మంది కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలయిన ఘటన మరవక ముందే పుల్లూరు విద్యార్థులు రోడ్డెక్కడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. గురుకులాల్లో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పుల్లూరు గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ఠ వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించామని మంత్రి తెలిపారు. గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు. నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పేద కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మంగ్రాజుపల్లి గ్రామంలో మంగ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ కాంగ్రెస్...

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 30:**

10 ఏళ్ళు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సుమారు రెండు ఏళ్లుగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రం ను అప్పుల కుప్పగా మారుస్తున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం సాత్నాల మండలం జామిని గ్రామ మాజీ ఎంపీటీసీ రేణుక బాయి తో పాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు, సిసి రోడ్లు, పానాది రోడ్ల నిర్మాణాలు, చివరికి స్మశాన వాటికల నిర్మాణాలు సైతం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు చేరడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చే అభ్యర్థులను గెలిపించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు తోపాటు ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వే లైన్ వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు. పోతరాజు రమేష్ . మహేందర్. రోహిదాస్.దినేష్. దాదారావు.. గ్రామస్థులు పాల్గొన్నారు.

## రష్యాలో భారీ భూకంపం

విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్- కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తు న్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

## రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

## సునామీ హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

రష్యాలో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించడంతో రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. ప్రజలంతా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సునామీ ముప్పును శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అమెరికా అధికారులు జారీ చేసే అలర్ట్‌లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలి. సునామీ హెచ్చరికలు జారీ అయితే.. వెంటనే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లండి. తీర ప్రాంతాలకు దూరంగా ఉండండి. అత్యవసర పరిస్థితికి సిద్ధమవ్వండి. మీ ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జింగ్ ఉండేలా చూసుకోండి. సాయం కోసం ఎమర్జెన్సీ నంబర్లను సంప్రదించండని కాన్సులేట్ జనరల్ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, తాజా పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పసిఫిక్ మహాసముద్రంలో భారీ భూకంపం కారణంగా హవాయి ప్రాంతానికి సునామీ అలర్ట్ జారీ అయ్యింది. అమెరికాలోని పసిఫిక్ తీర ప్రాంతాలకూ ముప్పు పొంచి ఉంది. ప్రజలంతా ధైర్యంగా ఉండండి. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి. అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు పాటించండని అధ్యక్షుడు సూచించారు. రష్యా తీర ప్రాంతమైన పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్స్కీ లో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 8.8గా నమోదైంది. దీంతో రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ దీవులను సునామీ తాకింది. రాకసి అలలు భారీగా ఎగసిపడుతున్నాయి. భూకంపం కారణంగా అనేక భవనాలు కొన్ని నిమిషాల పాటు-కదిలాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు, సునామీ నేపథ్యంలో ఇప్పటికే పలు తీర ప్రాంతాలను వరద ముంచెత్తినట్లు- తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు


టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ- పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ-, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ-, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు- చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు-బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-ఃూఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు- చేయబోతున్న డ్రోన్ సిటీ-, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న -టె-మాసెక్ హోల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హోల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు- వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ-జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

రూ.11,200కోట్ల వ్యయంతో ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం.. జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది.

# సిఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

**- పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ**



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు- సుదీర్ఘంగా చర్చించారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై- ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు- ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టు-బట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# ఇడి అదుపులో మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

**- సోదాల్లో భారీగా నగదు పట్టివేత**



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశు సంవర్థక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు- తేల్చారు. రూ. 700 కోట్లు- స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు.మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు కొనసాగాయి. కళ్యాణ్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు- పలు డాక్యుమెంట్లు- స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు- అవినీతి నిరోధక శా తన దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

**- నేడు తీర్పు వెలువరించే అవకాశం**




**న్యూఢిల్లీ,జూలై30( వెలుతురు):**
తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేరసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

## దేశ రాజధాని అంతర్గత భద్రతా వ్యవస్థ

# బలోపేతం దిశగా చర్యలు

**న్యూఢిల్లీ వెలుతురు జూలై 30:**
దేశ రాజధాని ఢిల్లీని మరింత భద్రతగా, ప్రశాంతంగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగానే రూ.54 కోట్ల వ్యయంతో పోలీసు భవన ప్రాజెక్టులను నిర్మించినట్లు చెప్పారు. బుధవారం రోజున న్యూఢిల్లీలో నూతనంగా నిర్మించిన 8 పోలీసు భవన ప్రాజెక్టులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా, సీనియర్ అధికారులు గరీమ భట్నాగర్, అతుల్ కాత్యార్, దివేశ్ చంద్ర శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో ఒకే గొడుగు పథకం (%ఖఎఎతీవశ్రీశ్రీఱ ూఛ్ష్రవవఎవ%)కింద కింద






రూ.4031 కోట్ల వ్యయంతో కొత్తగా 66 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిందన్నారు. అందులో భాగంగా బుధవారం రోజున నూతనంగా నిర్మించిన 8 నూతన భవన ప్రాజెక్టుల ప్రారంభోత్సవ సందర్భంలో మీతో పాటు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ రాజధానిలో అంతర్గత భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకంగా మారతాయన్నారు. అత్యవసరమైన అన్ని సేవలతోపాటు నీటి సరఫరా, కాలువ (సీవరేజ్), విద్యుత్, టెలిఫోన్, అగ్నిమాపక వ్యవస్థ సేవలన్నీ పూర్తిగా అమలవుతాయని పేర్కొన్నారు. దీంతోపాటు రహదారులు, తోటల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు, సోలార్ ప్యానెళ్లు, మరియు ఆధునిక మురుగు శుద్ధి ప్లాంట్లు వంటి పర్యావరణహిత సదుపాయాలు కూడా ఈ భవనాలలో ఏర్పాటు చేయబడ్డాయన్నారు. పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయన్నారు. పోలీస్ స్టేషన్లు, పోలీస్ హౌసింగ్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, ఆఫీస్ భవనాల నిర్మాణం మొదలైనవన్నీ ఇందులో ఉన్నాయని వివరించారు. ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన ఢిల్లీ పోలీస్, లోక్ నిర్మాణ విభాగం, గృహ మంత్రిత్వ శాఖ అధికారులందరికీ కేంద్ర మంత్రి అభినందనలు తె లిపారు. ప్రభుత్వ సుసంపన్న పాలన, స్పష్టత, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి ఇవి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. ఈ భవనాలను కేవలం నిర్మాణమైన కట్టడాలుగా మాత్రమే భావించవద్దని, ఇక్కడి నుంచే పోలీస్ చౌకీలు, పోలీస్ స్టేషన్లు, క్రైమ్ బ్రాంచ్ ఫింగర్‌ప్రింట్ బ్యూరో, అలాగే స్పెషల్ సెల్ కార్యకలాపాలు నిర్వహించబడతాయని తెలిపారు.పోలీస్ బలగాల పనితీరుతోపాటు ఢిల్లీలో









న్యాయవ్యవస్థ, ప్రజల భద్రత కూడా మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు. ఫింగర్ ప్రింట్ బ్యూరో, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, కె9 స్క్వాడ్ (డాగ్ స్క్వాడ్), ఫోరెన్సిక్ యూనిట్లకు సంబంధించి ఆధునిక సాంకేతికత, ప్రత్యేక నైపుణ్యం ఆధారంగా శాంతి, భద్రత మరియు చట్ట నిర్వహణను బలోపేతం చేస్తాయని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, ప్రమాదాల గుర్తింపు, క్లిష్టమైన నేరాల దర్యాప్తు వంటి సందర్భాల్లో ఈ యూనిట్ల పాత్ర అత్యంత కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

# గత యూపిఏ హయాంలో పాక్‌పై చర్యలేవీ

**- మోడీ మాత్రం దాడి చేసి భారత్ సత్తా చాటారు**

**- రాజ్యసభ చర్చలో కేంద్రమంత్రి నడ్డా**

**న్యూఢిల్లీ,జూలై30( వెలుతురు):**
ముంబై పేలుళ్ల ఘటనను ఆర్ఎస్ఎస్‌తో కాంగ్రెస్ ముడిపెట్టడంపై కేంద్రమంత్రి నడ్డా మండిపడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయన సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ, వారణాసి, ముంబై ఉగ్రదాదులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది అప్పటి ప్రభుత్వ అచేనత్వాన్ని చాటుతుందని అన్నారు. కానీ ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో కేవలం 22 నిమిషాల్లోనే పాక్‌పై ప్రతీకారం తీర్చుకుందని, ఇది ఆన్ రికార్డ్ అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్ ద్వారా పీఎం మోదీ ఇచ్చిన గట్టి స్పందన ఇంతవరకూ చరిత్రలోనే లేదని అన్నారు. ఆపరేషన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రెండోరోజైన బుధవారంనాడు రాజ్యసభలో కొనసాగిన చర్చలో నడ్డా మాట్లాడారు. ఆక్సాయ్ చిన్‌పై పార్లమెంటులో అప్పటి ప్రధాని నెహ్రూ చేసిన వ్యాఖ్యలను కూడా నడ్డా తప్పుపట్టారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను విడగొట్టిన ఇందిరాగాంధీకి మనం కృతజ్ఞతలు చెబుతున్నామని, కానీ సిమ్లా ఎగ్రిమెంట్‌తో



15,000 చదరపు కిలోమీటర్ల భూమిని పాక్‌కు కట్టబెట్టారని విమర్శించారు. అసలు విషయం ఇలా ఉంటే పాకిస్థాన్‌కు కేంద్రం లొంగిపోయిందంటూ తమను విమర్శించడం విడ్డూరమన్నారు. సాయుధ బలగాలకు రాజకీయ నాయకత్వం దిశానిర్దేశర చేయడం ఎంతో ముఖ్యమని నడ్డా పేర్కొన్నారు. 2005 ఢిల్లీ వరుస బాంబు పేలుళ్లు, 2006 వారణాసి ఉగ్రదాడి, 2006 ముంబై లోకల్ రైళ్లలో బాంబు పేలుళ్లు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇండియా-పాకిస్థాన్ మధ్య టెర్రర్ ట్రేడ్-టూరిజం కొనసాగాయని తప్పుపట్టారు. 2008లో అంత పెద్ద దాడి జరిగేతే ఆవిషయాన్ని కనీసం 2009 ఎస్‌సీఓ సదస్సులో ప్రస్తావించ లేకపోయారని అన్నారు. రక్తం-నీరు కలిసి ప్రవహించవని జైశంకర్, అణ్వస్త్రాల పేరుతో భారత్‌ను బెదిరించలేరని, ఉగ్రవాదానికి పాల్పడేవారికి- దానికి మద్దతిచ్చేవారికి తేడా ఏమీ లేదని ప్రధానమంత్రి మోదీ చాలా స్పష్టంగా పాక్‌కు వార్నింగ్ ఇచ్చారని నడ్డా తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో 370వ అధికరణ తర్వాత స్థానిక ఉగ్రవాదానికి తెరపడిందని నడ్డా తెలిపారు. 2010-14 మధ్య రాళ్లు రువ్వుడు ఘటనలు 2,654 చోటు-టేసుకున్నాయని చెప్పారు. అయితే గత మూడేళ్లుగా అలాంటి ఘటనలేవీ చోటు-చేసుకోలోదని అన్నారు. గత మూడేళ్లలో కశ్మీర్ లోయ మూతపడిన దాఖలాలు లేవని, ఇదంతా 370వ అధికరణ రద్దు ఫలితమేనని వివరించారు. ఉరీ సర్జికల్ దాడులపై మాట్లాడుతూ, ఉరీ దాడులకు పాల్పడ్డ వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రధాని ప్రకటించడం, కేవలం మూడు రోజుల్లో సర్జికల్ దాడులు విజయవంతంగా నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. 1947 తర్వాత పాక్‌కు ఇంత గట్టి సమాధానం ఇవ్వడం ఇదే ప్రథమమని చెప్పారు. ఇది మారుతున్న ఇండియా అని, రాజకీయ దృఢ సంకల్పం ఎవరికి ఉందో, ఏమి జరిగింతోందో అంతా చూస్తూనే ఉన్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాక్ వైఖరిని ఎండగడుతూ ప్రపంచ దేశాల్లో పర్యటించిన అఖిల పక్ష పార్టీలను ఆయన అభినందించారు.

# కొత్త చైనా గురు రాహుల్

**- ఆయనకు మనకన్నా..చైనాపైనే నమ్మకం**

**- లోక్‌సభలో ఘాటు విమర్శలు చేసిన జై శంకర్**

**న్యూఢిల్లీ,జూలై30( వెలుతురు):**
అధికార, ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధంతో పార్లమెంట్ సమావేశాలు చాలా వాడి వేడీగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బుధవారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ ను కొత్త చైనా గురువు అంటూ పరోక్ష దాడి చేశారు. లోక్ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీని విమర్శించారు. డోక్లాం సంక్షోభం వంటి కీలక సమయాల్లో భారత ప్రభుత్వం వివరణ గురించి చైనా రాయబారి నుండి ప్రైవేట్ ట్యూషన్ తీసుకోవడానికి కాంగ్రెస్ నాయకుడు ఇష్టపడతారని జైశంకర్ అన్నారు. 2017 డోక్లాం ప్రతిష్టంభన సమయంలో, భారత వైఖరిని సపోర్ట్ చేయకుండా.. చైనా రాయబారిని కలిశారని జైశంకర్ గుర్తు చేశారు. 'డోక్లాం సంక్షోభం కొనసాగుతోంది. మన సైన్యం చైనా సైన్యాన్ని ఎదుర్కొంటు-ండగా, ప్రతిపక్ష నాయకుడు.. మన ప్రభుత్వం లేదా విదేశాంగ మంత్రిత్వ నుండి కాకుండా, చైనా రాయబారి నుండి వివరణ తీసుకునేందుకు ఎంచుకున్నారని జైశంకర్ విమర్శించారు.కాగా, చైనాతో కాంగ్రెస్ అనుమానాస్పద సంబంధాలను కలిగి ఉందని జైశంకర్ ఆరోపించడం ఇదే మొదటిసారి కాదు. జూలై 25న, కాంగ్రెస్ కు చైనాతో 'రహస్య ఒప్పందాల' దీర్ఘకాల చరిత్ర ఉందని ఆయన ఆరోపించారు. వారి ఒప్పందాలు దేశ సార్వభౌమత్వాన్ని, వ్యూహాత్మక స్థితిని నిరంతరం రాజీ పడేలా చేశాయని అన్నారు. 1962 ఇండో-చైనా యుద్ధాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ విధానాలే బలహీనమైన భౌగోళిక రాజకీయ స్థానానికి కారణమని ఆరోపించారు. దౌత్యపరంగా, వ్యూహాత్మకంగా.. పెరుగుతున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పదేపదే విఫలమైందని జైశంకర్ ఆరోపించారు.

# సంపాదకీయం.. భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !



ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## స్థానిక విజయం లక్ష్యంగా
# కాంగ్రెస్ వ్యూహం

- బిసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేననున్న లక్ష్యం
- పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటినుంచి మీనాక్షి పాదయాత్ర



**రంగారెడ్డి,జూలై30( వెలుతురు):**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్దం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్దం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు-చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్‌లోగా స్తానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

- ఏటా హామీలే తప్ప ఆదుకునే ప్రయత్నం లేదు
- వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు

**ఏలూరు,జూలై30( వెలుతురు):**




ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ది లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్దులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ద పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

(ఆధ్యాత్మిక చింతన )

# సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**తిరుమల,జూలై30( వెలుతురు):**



పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

## రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి జూలై 30 వెలుతురు:**
కుత్బుల్లాపూర్ గాజుల రామారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిలుగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, వారి శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జూలై 30 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ లోని సీసీ రోడ్ల నిర్మాణం పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకోవచ్చారు. కార్పొరేటర్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి బుధవారం మహంకాళి నగర్ కాలనీ లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరు కావడంతో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కవితకు దీక్ష చేసే అర్హత లేదు..

**- వాతలు పెట్టినంత మాత్రాన నక్క పులి కాదు..**

**- ఆమె ఎప్పటికీ బహుజనవాది కాలేదు..**

**- ఎమ్మెల్సీపై కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ ఫైర్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 30:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. బీసీల కోసం ఆమె నిరాహార దీక్ష చేస్తాననడం నిజంగా హాస్యాస్పదమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం బీసీల ఊసెత్తని కవిత.. ఇప్పుడు ఏకంగా దీక్షకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ హయాంలో ధర్నాచౌక్‌ను ఎత్తేస్తే నోరుమెదపని ఆమెకు.. అసలు అక్కడ దీక్ష చేసే అర్హతే లేదన్నారు. వాతలు పెట్టినంత మాత్రాన నక్క, పులి కాదని.. కవిత ఎన్ని సురభి నాటకాటాలాడినా ఎప్పటికీ బహుజనవాది కాలేదంటూ ఎద్దేవా చేశారు. ఒక ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేసిన ఆమెకు అసలు దీక్ష ఎక్కడ చేయాలో తెలియదా అని ప్రశ్నించారు. కవితకు నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, వెళ్లి ఢిల్లీలో దీక్షచేయాలన్నారు. అసలు ఆమె దీక్ష చేసేది అన్న కేటీఆర్‌పై ఆధిపత్యం కోసమే తప్ప.. బీసీలపై ప్రేమతో కాదన్నారు. ఇంటిపోరులో బీసీలను పావులుగా వాడొద్దని ఇందిరాశోభన్ సూచించారు. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆమె.. తమది ముమ్మాటికీ బహుజనుల పక్షపాత సర్కార్ అని పేర్కొన్నారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో తాడోపేడో తేల్చుకుంటామన్నారు. హస్తిన పెద్దల మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ఇందిరాశోభన్ ధీమా వ్యక్తం చేశారు.



బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని రోడ్లలో ఉన్న గొంతులను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి వాటిలో బీటీని కూర్చి పనిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి పవన్ కాంగ్రెస్ నాయకులు మహేష్, జైసాల్, శేఖర్, హితేష్ తదితరులు పాల్గొన్నారు.
**హైదరాబాద్ వెలుతురు జూలై 30:**

### అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్, కార్డులు పంపిణీ చేస్తాం

## మది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు జులై 30:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శాస్త్ర గార్డెన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పెద కుటుంబాలకు మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి ఆదిపట్ల మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నంమున్సిపాలిటీ మరియు మండలం పలు గ్రామాల లబ్దిదారులకుమంజూరు అయిన నూతన రేషన్ కార్డులు తన చేతుల మీదుగా పంపిణీ చేసినఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ర్పాటు అయిన తరువాత పదేండ్లు పరిపాలన చేసిన బిఅర్ఎస్, ప్రభుత్వం ఎ ఒక్క కుటుంబానికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయలేదు అన్నారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి పాలనలో అర్హులైన ప్రతికుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేసి పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్, పార్టీ ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు రేషన్, కార్డులు ఒక్కటేకాదుఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు



అర్హులైనవారందరికీ అమలు అమలు చేస్తున్నాం అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అన్నారు ఈకార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకమదుసుధన్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసిశేఖర్ గౌడ్(మామ) ఇబ్రహీంట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంఖల కరుణాకర్ ఉప్పరిగూడ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, పాండురంగా రెడ్డి మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వేధిరే హన్మంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కట్ కమిటీడైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు నాయకులు వివిధశాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా...

**-కార్పొరేటర్ పై విమర్శలు చేయడం సరికాదు**
**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..**

**కూకట్ పల్లి జూలై 30 వెలుతురు:**
ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కార్పొరేటర్ పై విమర్శలు చేయడం సరికాదని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీ అనుపమ హాస్పిటల్ వెనక రోడ్డులో పోయిన వర్షాకాలం లోనే రోడ్ పైన వాటర్ ఆగి ఉండడంతో కార్లు ,బైకులు పాడవడం తో జోనల్ కమిషనర్ కి వివరించగా



స్వయంగా కమిషనర్ పరిశీలించి పది నెలల క్రితం మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్పొరేటర్ అధికారులను పనులు ప్రారంభం కాలేదని అడిగినపుడు శంకుస్థాపనకి ఎమ్మెల్యే ఇష్టపడడం లేదని చెప్పినందున స్థానికులను కూడా పంపియడం జరిగినది అప్పుడైనా అధికారులకు చెప్పకుండా వాయిదాలు వేసుకుంటూ వెళ్లడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వర్షాలు వచ్చినపుడు నియోజకవర్గం మొత్తం తిరిగే ఓపిక ఉంటది కానీ ఇంటి పక్కన చూడక పోవడానికి గల కారణం ఏమిటని ప్రజల కోసం అడిగిన ప్రశ్నను ద్వేషంగా చిత్రీకరించడం అనుచితమని గతంలో కార్పొరేటర్‌ను ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులు, బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పక్కన పెట్టారని మండిపడ్డారు. శంకు స్థాపనలకు సమయం ఇచ్చి కార్పొరేటర్ యూఎస్ఏ వెళుతున్నారని తెలుసుకొని యూఎస్ఏ వెళ్లాక శంకుస్థాపనలు చేసుకొని ,స్పోర్ట్స్ సామగ్రి జిహెచ్ఎంసి అధికారులు 150 కార్పొరేటర్ ల దగ్గర నుండి లెటర్ తీసుకొని మంజూరు చేసిన సామగ్రిని ఎమ్మెల్యే తీసుకొని 25 రోజులు ఇంట్లో పెట్టుకుని కార్పొరేటర్ వచ్చే రెండు రోజుల ముందు పంచడం ఎంతవరకు సబబం అని ఇప్పుడు ఎమ్మెల్యేను కలవమంటే ఎలా అని అన్నారు. డివిజన్ లో పది నెలల నుండి మంజూరైన పనులలో అన్ని పూర్తయ్యాయని ఈ ఒక్క రోడ్ పనులు మాత్రం మిగిలి పోయాయని ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి త్వరగా రోడ్ పనులు చేయించాలని కోరారు. ఎమ్మెల్యే పార్టీ మరీనా తరువాత కూడా శంకుస్థాపనలకు 30 నిమిషాలు లేదా గంట వేచి ఉండడం జరిగిందని రాజకీయంగా లబ్ధి కోసమే అయితే అసత్య ఆరోపణలు చేయాలని అనుకుంటే ఆ రోజే చేసేవాళమని అన్నారు. కార్పొరేటర్ నిరంతరం అభివృద్ధి కొరకు పాటుపడతారని అన్నారు.

## బి సి బిల్లు ఆమోదం కోసం ఢిల్లీ లో దీక్ష కు సిద్ధం

**- యాదవ హక్కుల పోరాట సమితి.**

**- జాతీయ అధ్యక్షులు (YHPS)**
**కుంట రవీందర్ యాదవ్..**



**హైదరాబాద్ వెలుతురు జూలై 30:**
రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కుంట రవీందర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో బీజేపీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అవసరం అయితే ఆమరణ దీక్ష కు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ ఉపాధ్యక్షులు ఎర్రం స్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి నక్క రాములు యాదవ్, జాతీయ అధికార ప్రతినిధి కుమారస్వామి యాదవ్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలను అణగదొక్కారని, ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత బీసీల మీద కపట ప్రేమ చూపిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలపై ప్రేమ ఉన్నట్టు నటిస్తూ డ్రామాలు ఆడుతున్నాయని అన్నారు. తెలంగాణలో బీసీల అణిచివేతనే ప్రధానంగా బీజేపీ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. 0.1 శాతం జనాభా ఉన్న అగ్రకుల వ్యక్తిని బీజేపీ రాష్ట్ర చీఫ్ పదవి ఇచ్చి బీసీలను అవమానించారని ఆరోపించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం జంతర్ మంతర్ దగ్గర చేపట్టబోయే ధర్నాలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో సిఫార్సు చేసిన మండల్ కమిషన్ వెంటనే అమలుపరచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు తెనుగు రాజు ముదిరాజ్, విలాస్ యాదవ్, అమర్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకలకు రావాలని గవర్నర్ కు ఆహ్వానం...

**- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆహ్వా న పత్రికను**
**అందజేసిన అవంతి కళా శాల చైర్మన్ శ్రీనివాసరావు..**



**వెలుతురు, హైదరాబాద్ జూలై 30 :**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను అ వంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఛైర్మన్, ఏపీ మాజీమంత్రి ఎం.శ్రీనివాస రావు బుధవారం మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా గవర్నర్ ను శాలువాతో సత్కరించి, అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ 20వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశా రు. ఈ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు, ఉ పాధ్యా యులకు ప్రేరణగా నిలవా లని ఆయన కోరారు. అనంతరం బర్కత్ పురలోని అవంతి కళాశాలలో ఎం.శ్రీనివా సరావు మాట్లాడుతూ ..అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ 1992లో స్థా పించబడింద ని నేడు అవంతి గ్రూ ప్ దేశవ్యాప్తంగా 20 ప్రముఖ విద్యా సంస్థల నెట్ వర్క్‌గా మారిందని తె లిపారు. ఇంజినీరింగ్, ఫార్మ సీ, మే నేజ్మెంట్, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అంది స్తున్నామని పేర్కొన్నారు. అవంతి గ్రూప్ లో ప్రఖ్యాతమైన విద్యాసంస్థగా నిలిచిందన్నారు. సెప్టెంబర్ లో నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని గవ ర్నర్ తెలిపారని వివరించారు.

## హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

**- ఎకరాకు రూ.65.34 కోట్లు పలికిన వేలం ధర**

**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ. 65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గే-టె-డ్ కమ్యూనిటీ-ల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

## చురుకుగా ఖైరతాబాద్ గణేశ్ విగ్రహ పనులు



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
గణేశ్ ఉత్సవాలు దగ్గర పడుతుండటంతో ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహం పనులు వేగం పుంజుకున్నాయి. ఈ సంవత్సరం 69 అడుగుల శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. మూడు నెలల ముందే కర్రపూజతో ప్రారంభమైన ఈ పనులు శరవేగంగా ఊపందుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పనులకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహం తయారీ పనుల గురించి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

## ఎమర్జెన్సీలో ఆదుకున్న క్రితిక ఆసుపత్రి - బాధితులు...!

**- జూపల్లి పై అభిమానం చూపిన యాజమాన్యం..!**

**- దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు..!**


**- కురువ ఒగ్గు రాములుకు న్యాయం చేసిన యాజమాన్యం..!**

**- పరిస్థితి గమనించి మానవతా దృక్పధం..!**

**- తమ వంతు సాయం చేసిన యాజమాన్యం...!**

**- విషయం తెలుసుకొని ఇరువురితో చర్చించిన ఐఎన్టియుసి (ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు...!**

**- పరిస్థితి సద్దుమణిగేలా డాక్టర్ మురహరి బుద్దారం చొరవ..!9441739988.**




**హైదరాబాద్ వెలుతురు జూలై 30,:**
వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా పెద్దముద్దునూరు గ్రామ పరిధిలో 11కె.వి విద్యుత్ తీగలులాగే క్రమంలో ఒగ్గు రాములు అనేవ్యక్తికి జరిగిన ఆక్సిడెంట్ లో భాగంగా చావు బ్రతుకుల మధ్య ఉన్న వ్యక్తి సమాచారం కృతిక ఆసుపత్రికి వారి టీంద్వారా అందిన సమాచారంతో ఏమర్జెన్సీ కేసుగా పరిగనించి ఆసుపత్రిలో ఒగ్గు రాములుకు మెరుగైన వైద్యం అందించారు. ఈ క్రమంలో ఆర్థిక వెసులుబాటు లేక ఇబ్బందిపడ్డ బాధిత కుటుంబం తప్పని పరిస్థితిలో డిశ్చార్జ్ కోసం చేసిన ప్రయత్నంలో వారి పరిస్థితి వివరించే క్రమంలో ఆక్సిడెంట్ కు కారకులైన డిపార్ట్మెంట్ వారు మరియు స్థానిక కాంట్రాక్టర్ స్పందించక పోవటంతో బిల్లు చెల్లించలేని పరిస్థితిలో బాధితులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో జూపల్లిని సంప్రదించగా తాను ఫోన్ చేసి కొంత డబ్బులు కట్టించుకొని డిశ్చార్జ్ చేయాలని చెప్పారు. అయితే బిల్లు చాలా ఎక్కువగా పెండింగ్ ఉంది కావున కొంత ఆసుపత్రి పరిస్థితి గమనించమని మంత్రిని అడగగా ఆసుపత్రికి వచ్చి పూర్తి సమాచారం తెలుసుకుంటానని యాజమాన్యంతో మాట్లాడారని, మంత్రి రాకపోవటంతో ఎవరో మంత్రిపేరిట ఫేక్ కాల్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారనుకుని యాజమాన్యంతో సంప్రదించకుండా బిల్లు విషయంపై సిబ్బందిలో ఒక వ్యక్తి దురుసుగా ప్రవర్తించడంతో ఈ పరిణామం చోటు చేసుకుందని తెలిపారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో జరిగిన విషయంపై పూర్తి సమాచారం సేకరించిన ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం చొరవ తీసుకొని పరిస్థితి అంతటిని యాజమాన్యంతో చెప్పి వారిని ఈ అంశంపై మానవతాదృక్పధంతో స్పందించి వారిని డిశ్చార్జ్ చేయించి జూపల్లి టీం ఆధ్వర్యంలో నీమ్స్ లో చేర్పించటం జరిగింది. అయితే వాస్తవానికి అర్ధరాత్రి సమయంలో పేషంట్ దగ్గర కనీసం డబ్బులులేవు వారు ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ కోసం వెళ్ళాలి అనుకునే పరిస్థితిలో మధ్య రాత్రి కావటం ఎవరు పట్టించుకుంటారో లేదో అనే ఆలోచనతో యాజమాన్యం దాదాపుగా మొదట డబ్బులు కట్టించుకోకుండానే అత్యవసరవైద్యం కూడా అందించారని, తరువాత కొందరు వచ్చి గద్దింపు ధోరణితో ఆసుపత్రిని చులకన చేసి మాట్లాడటం అదే రోజు యాజమాన్యం ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడం వల్ల సిబ్బందిలో ఒక వ్యక్తి పని వత్తిడిలో భాగంగా ఏ రోజు బిల్లు ఆరోజు చెల్లించుకునే క్రమంలో కొంత అసహనంతో వారిపై అలా ప్రవర్తించారని చర్చల సందర్భంగా పూర్తి వివరాలు యాజమాన్యం వారు ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారంకు తెలపటంతో సమస్యను పూర్తిగా సద్దుమణిగించారు. అదేవిధంగా ఎమర్జెన్సీ సమయంలో ఆసుపత్రికి డబ్బులు కట్టక పోయినా మెరుగైన వైద్యం అందించటం కోసం యాజమాన్యం కృషి చేసే విషయంపై వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మంత్రి జూపల్లి పనిలో బిజీగా ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకోసం స్పందించి ఫోన్ చేయటం ఆ నియోజకవర్గ ప్రజల అదృష్టం అని ఆసుపత్రి యాజమాన్యం అభిమానం వ్యక్తం చేశారు.

## స్థానికంలో గెలుపు లక్ష్యంగా కృషి చేయాలి..

**- బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు**



**నెల్లికుదురు వెలుతురు జులై 30:**
స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు పార్టీ శ్రేణులను ఆదేశించినట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం మానుకోట పర్యటనకు వచ్చిన రామచంద్రరావును నెల్లికుదురు బిజెపి నేతలు కలిశారు.దీంతో ఆయననాయకులకు దిశా నిర్దేశం చేశారన్నారు. కార్యక్రమంలో బూతు అధ్యక్షులు బొబ్బల కృష్ణ,తూముశ్రీనివాస్, ఎండి ముస్తఫా,కొలిపాక రమేష్, నీలం మల్లేష్,జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంతరబోయిన. వెంకన్న-రాధిక కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో హాజరైన గ్రామ పెద్దలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 30**
మండలం నీర్నంల గ్రామానికి చెందిన దొంతర బోయిన వెంకన్న రాధిక కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో ముత్యాల రవి, దాసరి నరసింహా, పబ్బు హుస్సేన్, ముత్యాల, సాయిలు, సుర్వి సత్తయ్య, సుర్వి వెంకన్న, నోముల శంకర్, కోయగురి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**మునుగోడు, జూలై 30 (వెలుతురు):**
మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మేడి యాదయ్య - యాదమ్మ దంపతుల కుమారుడు నవీన్ వివాహ వేడుకలు బుధవారం వి యస్ ఫంక్షన్ హాల్ పులిపల్పులలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం, మండల సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్,పోలగోని సైదులు,గజ్జెల బాలరాజు,మేడి చంద్రస్వామి,వరంగంటి శంకర్, దోటి కరుణాకర్,పగిళ్ల రాము,నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుపై బిజెపి కాంగ్రెస్ ద్వంద వైఖరి

**- జాగృతి స్టేట్ లీడర్ డా.శ్రీకాంత్ గౌడ్**




**ఇనుగుర్తి వెలుతురు జూలై 30:**
బీసీ బిల్లు పై బిజెపి కాంగ్రెస్ లు జంధ్రవైఖరి న అవలంబిస్తున్నాయని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారానికి చెందిన జాగృతి స్టేట్ లీడర్ డా.నల మాస శ్రీకాంత్ గౌడ్ విమర్శించారు. పార్లమెంట్ సెషన్స్ లో బిల్లు పెట్టాలన్న డిమాండ్ తో ఆగస్ట్ మొదటి వారం 4,5,6,7 తేదీ లలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిరవధిక నిరాహార దీక్ష చేయనున్న పోస్టర్ను కవిత నివాసంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధి ఉంటే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోయి బీసీ బిల్లు ఆమోదానికి కేంద్రం పైన వత్తిడి పెంచాలని శ్రీకాంత్ గౌడ్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు..

**- కేసముద్రం మండల నాయకులు, వ్యాపారస్థులు**





**కేసముద్రం వెలుతురు జూలై 30:**
కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కు చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ - సుహాసిని దంపతుల కుమార్తె దివ్య- ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం నాడు హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల కు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు... ఈ వివాహ మహోత్సవానికి మర్రి రంగారావు,చల్లా లింగారెడ్డి,చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,రావుల జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ వోలం చంద్ర మోహన్,రావుల రవిచందర్ రెడ్డి,వేం రాం చంద్రారెడ్డి,దామారకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్,నజీర్ అహ్మద్ కఘుటం శ్రీను,హారిష్ నాయక్,సట్ల వెంకన్న,వీరు నాయక్, భానోత్ వెంకన్న,బిత్రు వెంకన్న,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు..

**- ఎంఎస్పీ జాతీయ నేత సుబ్బారావు.**

**ఇనుగుర్తి వెలుతురు జూలై 30:**
ఎమ్మార్పీఎస్ మండల గ్రామ నూతన కమిటీల నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు ఎం ఎస్ పి జాతీయ ప్రధాన కార్యదర్శి ముమ్మడి వరకు చిన్న సుబ్బారావు ప్రకటించారు మండల ఇన్చార్జ్ కొమ్ము నాగరాజ్( రాజేష్)ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ.. కమిటీ అనుబంధ సంఘ నిర్మాణాలు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు,గీత కార్మికులు, చేనేత కార్మికుల కమిటీలు సైతం వేస్తామన్నారు.పాత కమిటీలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఆగస్టు 13న,చలో హైదరాబాద్ చేయూత పెన్షన్ దారుల సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



పోలేపాక శంకర్,తమ్మడపల్లి యాదగిరి, తమ్మడపల్లి పవన్, దేవులపల్లి వెంకన్న,గుజ్జునూరి సురేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**జహీరాబాద్ వెలుతురు జూలై 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో పస్తాపూర్ మైనారిటీ గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కోకుండ ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారనితెలియ జేశారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏజిపి దత్తాత్రేయ రెడ్డి గారు, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్, విజయ్ కుమార్, తుల్జారాం, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదరికాన్ని జయించే శక్తి విద్యతోనే ఉంది

**- న్యాల్కల్ కస్తూర్బా బాలికల పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించిన**

**- జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 30:**
జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ సూచన మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా బుధవారం న్యాల్కల్ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి అక్కడున్న సమస్యలను ఉపాధ్యాయురాలు, విధ్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంబంధించిన వంటగది, భోజనశాల, స్టోర్ రూమ్లను తనిఖీ చేశారు. చిన్న చిన్న తప్పిదాలు, నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ఉపాధ్యాయురాళ్లకు, వంటశాల సిబ్బందిని సూచించారు. పిల్లలందరికి నాణ్యమైన ఆహారం పెట్టాలన్నారు. ఆలాగే మెనూని తప్పని సరిగా పాటించాలని సూచించారు. తదుపరి విద్యార్థులందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కొన్ని విజ్ఞాపనలు చేయగా పాఠశాల నుండి జిల్లా కలెక్టర్ కి వారు ఫోన్ ద్వారా సమస్యలను వివరించి కావలసిన చర్యలు తీసుకోని సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. కలెక్టర్ సానుకులంగా స్పందించి నేరుగా వచ్చి కలవమని అన్నారు. ఈ కారిక్రమంలో మహిళా కాంగ్రెస్ న్యాల్కల్ బ్లాక్ ముఖ్య నాయకురాలు శారధ భాస్కర్ రెడ్డి, న్యాల్కల్ మండల ముఖ్య నాయకురాలు మల్లికా రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్నేహ, మహిళా నాయకురాలు ఆసియా బేగం తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయాల్సిందే

**- టిపిటిఎఫ్**



**ఇనుగుర్తి వెలుతురు జులై 30:**
ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాల్సిందేనని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ అన్నారు.ఫెడరేషన్ ఇనుగుర్తి మండల శాఖ సబ్ కమిటీ సమావేశము మండల శాఖ ప్రధాన కార్యదర్శి కదిర ప్రభాకర్ అధ్యక్షతన ఎంపీపీ ఎస్ చిన్న ముప్పారం లో బుధవారం జరిగింది.జరిగినది దీనికి ఆయన హాజరై హాజరై మాట్లాడుతూ.. సిపిఎస్ ఇంకెప్పుడు రద్దు చేసి ఓపిఎస్ ను అమలు అమలు చేస్తారన్నారు.పదవి విరమణ ద్వారా జిహెచ్ఎం స్కూల్ అసిస్టెంట్స్,పిఎస్ హెచ్ఎం పోస్టులు ఖాళీలుగా ఏర్పడ్డాయని విద్యాసంవత్సర ప్రారంభంలోనే వాటిని బదిలీలు, ప్రమోషన్ల ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలన్నారు.జీవో నెంబర్ 25 ను సవరించి 40 మంది విద్యార్థులున్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుని నియామకం చేపట్టి వాటిని కాపాడాలన్నారు.పిఆర్సి నివేదిక తెప్పించుకుని 2023 జూలై 1 నుండి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వి మల్లయ్య,శైలజ,సాగర్,రాజు, కోటేశ్వరరావు,సారంగపాణి తదితరులుపాల్గొన్నారు.

## ఇనుగుర్తి లో ఎరువుల షాపులు తనిఖీ

**- యూరియా ఫుల్..ఆందోళన వద్దు:డి ఏ ఓ**




**ఇనుగుర్తి వెలుతురు జులై 30:**
మండలంలో సరిపడినంత యూరియా నిల్వలు ఉన్నాయని ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి అజ్మీర శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మానుకోట జిల్లా ఇనుగుర్తి లో ఆయన బుధవారం ఎంఏవో భూక్య మహేందర్ తో కలిసి ఎరువుల షాపులను తనిఖీ చేశారు. యూరియా నిలువలు పీఓఎస్ మిషన్ లో స్టాక్, భౌతిక స్టాక్ ఎంత ఉందో చూశారు.స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. కృత్రిమ కొరత సృష్టించకుండా అందుబాటులో ఉంటూ రైతులకు యూరియా అందించాలని డీలర్లను ఆదేశించారు. వారితోపాటు ఎఇవొ భాస్కర్ ఉన్నారు.

## నెల్లికుదురు శివాలయానికి హుస్సేన్ నాయక్ రూ.50వేల విరాళం.



**నెల్లికుదురు వెలుతురు జులై 30:**
మానుకోట జిల్లా నెల్లికుదురు లోని చారిత్రక మహిమాన్విత శివాలయ పునరుద్ధరణకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రూ.50,000ల విరాళం పంపించారు.సంబంధిత నగదును బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ ద్వారా బుధవారం స్థానిక ఆలయంలో శివాలయ అభివృద్ధి కమిటీకి,అర్చకులకు అప్పగించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పర్నె ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యుగంధర్,లక్ష్మణ్ ప్రకాష్,సురేష్,మోహన్ రావ, ప్రవీణ్,రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాగారం.. విద్యుత్ సబ్ స్టేషన్ లో'ఆనాఫ్ బ్రేకర్'బిగింపు..



**ఇనుగుర్తి వెలుతురు జులై 30:**
మానుకోట జిల్లా మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం లోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆన్ ఆఫ్ బ్రేకర్ బుధవారం బిగించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు ఏఈ ఎన్.సింధు మాట్లాడుతూ.. సంబంధిత సబ్ స్టేషన్ నుంచి జామ తండా,సీతారామపురం గ్రామాలకు జాయింట్ గా ఒకే ఆన్ ఆఫ్ బ్రేకర్ ఉండేదని ప్రస్తుతం సపరేట్ చేస్తూ రూ. 3 లక్షల విలువగల మరో కొత్త ఆన్ ఆఫ్ బ్రేకర్ బిగించామన్నారు. దీంతో ఎల్సీ తీసుకోవడంలో రెండు గ్రామాలకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ వెంకటేష్,ఎ.ఎల్.ఎన్.లు షేక్ ముస్తఫ,జె.శ్రీకాంత్,వి.డబ్ల్యు మునిగంటి సందీప్ చారి పాల్గొన్నారు.

## నెల్లికుదురులో ఫెర్టిలైజర్ షాపులు విజిట్

**నెల్లికుదురు వెలుతురు జులై 30:**
మండల కేంద్రం నెల్లికుదురులోని ఫర్టిలైజర్ షాపులను,పిఎసిఎస్ సంఘాలను,ఆగ్రోస్ రైతుసేవా కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారిఎ. శ్రీనివాస రావు,ఎంఏఓ షేక్ యాస్మిన్ తో కలిసి బుధవారం విజిట్ చేశారు. ఎరువుల నిల్వలను,ఈ పాస్ మెషిన్ లో గల స్టాక్ వివరాలు,స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ ఎమ్మార్పీ రేటుకే ఎరువుల ను విక్రయించాలని,కృతిమ కొరత సృష్టిస్తే సంబంధిత డీలర్స్ పైన కఠిన చర్యలు తీసుకొని ఫెర్టిలైజర్ లైసెన్స్ ను రద్దు చేస్తామని చేస్తామని మని హెచ్చరించారు.



## బీజేపీ న్యాల్కల్ మండల కమిటీని ప్రకటించిన పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్

- స్థానిక ఎన్నికలో గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకులు పని చేయాలి...

- మండలంలో అన్ని స్థానాలలో బీజేపీ పోటీ చేస్తుంది...



**జహీరాబాద్ వెలుతురు జూలై 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యాల్కల్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ న్యాల్కల్ మండల పూర్తి కమిటీని ప్రకటించారు. మండల కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా రాహుల్ పాలింకర్, భీమన్న, ఉపాధ్యక్షులుగా సతీష్ మహారాజ్, రేఖా లక్ష్మి, ఎంపీ సునీతారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కార్యదర్శులుగా బిజిలిపురం శ్రీకాంత్, బిజిలిపురం నవీన్ కుమార్, అరవింద్ చౌహాన్, కోశాధికారిగా రూపా పాటిల్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా సతీష్ గుప్త, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వీరారెడ్డి శ్రీధర్ మహారాజ్, మహేష్, పాండులతో పాటు ఇతరులను నియమించిన్నట్లు వారు ప్రకటించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి న్యాల్కల్ మండల ఎంపీపీ, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకుంటామని తెలియజేశారు. నాయకులు ఎవరు కూడా భయపడకుండా పార్టీ గెలుపుకై పని చేయాలని పిలుపునిచ్చారు. న్యాల్కల్ మండలంలోని అన్ని స్థానాలలో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## ముఖ్య మంత్రి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**జహీరాబాద్ వెలుతురు జూలై 30:**



ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశానుసారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 12 మంది లబ్దిదారులకు రూ.3,39,500ల విలువ గల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు కి, స్థానిక నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ హజ్ కమిటీ మెంబర్ మొహమ్మద్ యూసఫ్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, సత్య ముదిరాజ్, గణేష్, ప్రభు, శంకర్ పటేల్, దీపక్, ప్రవీణ్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం....!

- ఇండ్ల పనులు ప్రారంభించిన వార్డు ఇంచార్జ్ మొహమ్మద్ గౌస్



**జహీరాబాద్ వెలుతురు జూలై 30:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 34వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు వార్డు ఇంచార్జి మొహమ్మద్ గౌస్ పట్టాలు పంపిణి చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గత 10 సంవత్సరాలనుండి కాలనిలో ఒక్క ఇల్లు మంజూరు కాలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పక్కా ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి క్షణం ప్రజల కొరకు ఆలోచిస్తూ పేదలకు న్యాయం చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు నివసించడానికి గూడు ఉండాలని తపన పడ్డ ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం కొనసాగిస్తున్నారని అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ జహీరాబాద్ ప్రజల కొరకు నేనున్నానని భరోసా కల్పిస్తూ కావాల్సిన ప్రతి పేదోడికి పక్కా ఇండ్లపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో వార్డును అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని అన్నారు.

## ఖేడ్ సబ్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ పూలే సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 30 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నూతన సబ్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఉమా హారతి కు అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం,ప్రధాన కార్యదర్శి వై పండరి మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో సన్మానించి అంబేద్కర్ ఫోటో బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సబ్ కలెక్టర్ కి ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ వినతి పత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో అంబేద్కర్ పూలే సేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తి, ఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేసేందుకే వైద్య పరీక్షలు

- సిటీ సెంటర్ ఆసుపత్రి డైరెక్టర్ శుక్లవర్ధన్ రెడ్డి వెల్లడి...



**జహీరాబాద్ వెలుతురు జూలై 30:**
విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేసేందుకే వారికి వైద్య పరీక్షలు నిర్వహించామని, రాబోయే రోజుల్లో ఇలాంటి క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్యానికి పరిరక్షించడం



జరుగుతుందని, సిటీ సెంటర్ ఆసుపత్రి ప్రధాన డాక్టర్ ఆరాధన్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యపరమైన విషయాలను వారు తల్లితండ్రులకు తెలపడం జరిగిందని పల్లవి స్కూల్ డైరెక్టర్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు పట్టణంలోని పస్తపూర్ వార్డులో గల పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ లో సిటీ సెంటర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ప్రత్యేక మెడికల్ క్యాంప్ పాఠశాల ప్రతినిధి గంకటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ప్రముఖ డెంటిస్ట్ పరిక్షిస్తూ వారికి విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు. పిల్లలకు చక్లెట్ లు అధికంగా ఇవ్వకుండా పరిమితంగా ఇవ్వాలని, లేనియెడల పిల్లల పళ్ళు చెడిపోయే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని పిల్లలా తల్లితండ్రులు గమనించాలని డాక్టర్ ఆరాధన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పల్లవి పాఠశాల క్యాంపస్ లో ఉన్న విద్యార్థుల ఆరోగ్య విషయమై ఎప్పటికప్పుడు పరిశీలించి చదువుతో పాటు వారికి క్రీడల్లో కూడా ప్రత్యేక శిక్షకుల ద్వారా మెలకువలు నేర్పిస్తామని, వారు కేవలం మండలంలోనే కాకుండా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా రాణించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆలేఖ్య, డైరెక్టర్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సిటీ సెంటర్ డాక్టర్ ఆరాధన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మొయిజ్, సిటీ సెంటర్ డాక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**
ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ



పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్.ఐ. శ్వేతతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగు నీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశు



భ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను అందించి క్రీడారంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా



వ్యవహరించాలని, సమయం పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి స్టాకు నిల్వలు, ధరల పట్టిక, రశీదు పుస్తకాలను పరిశీలించారు. రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రశీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డి.సి.ఎం.ఎస్. రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా అంశాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ది పొందిన లబ్దిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం, జిల్లా వ్యవసాయ అధికారి భుక్య ఛత్రు, తహసిల్దార్ సదానందంతో కలిసి మండలంలోని దాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిసరాలు, ఆహార నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమయానుసారంగా పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన మందులు, పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులకు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థల పరిశీలన చేశారు.దఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ టీడబ్ల్యూటీయు భద్రాద్రి జిల్లాలో ఏకగ్రీవం

### కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మీడియా సమావేశం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**



**రాములు నాయక్ గుగులోత్ టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యు రాష్ట్ర అధ్యక్షులు**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టీఎస్ టీడబ్ల్యూటీయు రాష్ట్ర శాఖ ఎన్నికల పైనా హర్షం వ్యక్తం చేసిన కొమురం భీమ్ ఆసిఫాబాద్ టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ జిల్లా శాఖ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ పాల్గొన్నారు . అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ఈ ఆదివారం భద్రాది



కొత్తగూడెం జిల్లా భద్రాచలం గిరిజన అభ్యుదయ భవనం యందు అంగరంగ వైభవంగా సంఘం ఎన్నికలు జరగడం ఏకిగ్రీవంగా సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు గా శ్రీ రాములు నాయక్ ని, ప్రధానకార్యదర్శి గా జి అశోక్ ని, గౌరవ అధ్యక్షులు గా మాడవి లక్ష్మన్ ని ఎన్నుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు ఈసందర్బంగా శ్రీ రాములు నాయక్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం పటిష్టానికి ఎనలేని సేవా చేసారని అంచేలాంచేలగా ఎదిగి ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు పదవి దక్కడం సంతోషకరమని అయన సంఘానికి చేసిన సేవను కొనియాడారు బిభవిష్యత్ లో టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యు సంఘం గిరిజన సంక్షేమ శాఖా ఉపాధ్యాయుల పక్సానా ప్రతి సమస్యల పైనా సంఘటీతంగా పోరాటం చేస్తుందని నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గాని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా శాఖా పూర్తి మద్దతు తెలుపుతుందని రాష్ట్ర కార్యవర్గం లో మన జిల్లా నుండి ఉపాధ్యక్షులు గా కొట్నాక్, యాదవరావ్ గిన్నెధరి , మహిళా కార్యదర్శి గా దుర్వ, శైలజా, మోడీ,జాయింట్ సెక్రటరీ ఎస్, వెంకటేశం సల్గుపల్లి, ఆర్గనైసింగ్ సెక్రటరీ, ఉయిక, శంకర్ రాసిమెట్ట కార్యదర్శులు గా బండ మీనారెడ్డి, కోర్వేత మనోహర్ ను ఎన్నుకోవడం హార్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమం లో టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి. గోపాల్ కోశాధికారి కూడ్మేత. అనంత్ పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్, టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యు జిల్లా కార్యదర్శులు కొమురం మాధవ్రావ్.వెద్మ యస్వంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా సహాయపడండి

- విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించిన ఎన్టీఆర్ నగర్ ప్రజలు.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**
మంచిర్యాల జిల్లా తాండూరు గ్రామ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో, మినీ ట్రాన్స్ఫార్మర్ తో నాలుగు కాలనీలకు విద్యుత్ సరఫరా చేయడంతో ఓవర్ లోడ్ కావడంతో గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఇషా కు విజ్ఞప్తి చేయగా, విద్యుత్ శాఖ అధికారులను కలిసి బుధవారం వినతిపత్రం సమర్పించారు. స్పందించిన అధికారులు చిన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి, పెద్ద ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి అంతరాయం లేకుండా ఎన్టీఆర్ కాలనీకి విద్యుత్ సరఫరాను కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు.

# అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ సీజ్ చేయాలి.

- మంచిర్యాలలోని మిమ్స్ హాస్టల్ ని సీజ్ చేసి, యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.
- మృతి చెందిన సహస్ర కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సబ్బని రాజేంద్రప్రసాద్.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**



మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రైవేట్ హాస్టల్స్ పెట్టి విద్యార్థుల నుండి 3 వేల నుండి 10 వేల వరకు హాస్టల్ ఫీజులు తీసుకుంటూ, ప్రవేట్ హాస్టల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని,ఇలాంటి అనుమతి లేని హాస్టల్స్ నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని, కాబట్టి తక్షణమే అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ పై సంబంధిత మున్సిపల్ అధికారులు, డిఐఈఓ, కలెక్టర్, లు స్పందించి, అనుమతి లేని ప్రైవేట్ హాస్టలను సీజ్ చేయాలని, మంగళవారం మంచిర్యాల పట్టణంలో అనుమతి లేని మిమ్స్ హాస్టల్లో కొత్తపల్లి సహస్ర అనే ఇంటర్ సెకండియర్ విద్యార్థిని, మిమ్స్ యజమాన్య నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో కిటికీ కి ఎటువంటి గ్రిల్స్ లేకపోవడంతో సహస్ర హాస్టల్ భవనం పై నుండి కింద పడి చనిపోయిందని, ఈ విద్యార్థినీ చావుకి మిమ్స్ యజమాన్యం బాధ్యత వహించి, విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సహస్ర మృతి చెందిన సంఘటనపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆ హాస్టల్ ని సీజ్ చేయాలని, యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక..

- రూరల్ మండలంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పర్యటన
- దిమ్మ గ్రామంలో రహదారుల నిర్మాణానికి భూమి పూజ..



**ఆదిలాబాద్ వెలుతురు జూలై 30:**
మారుమూల గ్రామీణ ప్రాంతాల మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే తన ముందున్న లక్ష్యం అని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ అన్నారు. బుధవారం అదిలాబాద్ రూరల్ మండలం దిమ్మ గ్రామంలో రూ. 7 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బిజెపిలో స్వచ్ఛందంగా చేరారు. దిమ్మ గ్రామాన్ని గత పాలకులు పట్టించుకోలేదని , తమ గ్రామ సమస్యల పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు అందరి సమస్యలు తెలుసని అన్నారు. తాను చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక రాజకీయ నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, పదేళ్లు అధికారంలో ఉన్న వ్యక్తి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.వర్షాకాలంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి అసెంబ్లీలో గళం ఎత్తడం వల్లే పొలంబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూమన్న. నరేష్ రెడ్డి. రమణ. అశోక్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి. మయూర్ చంద్ర గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి పసుపుల రాజు ఆలూరు రాయల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న సాహిల్ చౌదరి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జూలై 30:**
ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న సాహిల్ చౌదరి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, బుధవారం రిమ్స్ ఆస్పత్రిలో సాహిల్ మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎగ్జామ్ షెడ్యూల్ ముందు రావడంతో సాహిల్ ఆందోళన చెందాడని తోటి విద్యార్థులు తెలిపారు అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు రాజస్థాన్ నుండి బయలుదేరి ఆదిలాబాద్ కు వస్తున్నారని తెలిపారు. భౌతికకాయాన్ని రాజస్థాన్ కు పంపే విధంగా అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపడుతుందన్నారు. అదేవిధంగా వసతి గృహంలో నెలకొన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

# మహిళా శ్రేయస్సుకు పెద్దపీట

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**
ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి జిల్లా





మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను భాగస్వామ్యులను చేసి వచ్చిన నిధులలో 3 శాతం కమీషన్ ఇవ్వడం జరుగుతుందని, దాదాపు 40 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా చెన్నూర్కు డ్రోన్ స్ప్రేయర్ అందించి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా అవసరం ఉన్న రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి ఉన్న మహిళలు తమ స్వంత భూమిలో పత్తితో పాటు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని, తద్వారా ఎకరానికి 1 లక్ష రూపాయల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని, అందుకు అవసరమైన విత్తనాలను ఉపాధిహామీ పథకం నర్సరీలో మొక్కలుగా పెంచాలని తెలిపారు. జిల్లాలో మరో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని, మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొబైల్ ఫిష్ కార్యక్రమాన్ని హాజీపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, భీమారం, బెల్లంపల్లి మండలాలకు 2 మంజూరు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహించేందుకు మందమర్రి మండలానికి మంజూరు చేయడం జరిగిందని, అనువైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లీటర్కు 2.5 రూపాయల వరకు కమీషన్ వస్తుందని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ 10వ తరగతి, ఇంటర్లలో పరీక్షలకు హాజరయ్యేలా అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, రాజీవ్ యువ వికాసం పథకంలో వాహనం తీసుకొని ఆసక్తి గల మహిళలు డ్రైవింగ్ శిక్షణ పొందాలని, మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి బజార్ మార్ట్ మహిళలు తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులు బ్రాండింగ్ విక్రయించాలని తెలిపారు. మహిళలు వ్యక్తిగతంగా చేసే పెద్ద వ్యాపారాలపై వచ్చే ఆదాయం నుండి కొంత శాతం జిల్లా / మండల సమాఖ్యకు అందించాలని, ఆ కమీషన్ను ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని తెలిపారు. దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మరొక ప్లాంట్కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాల్లో ఉన్న ఇండ్లకు ఇండ్ల పట్టాలి ఇవ్వాలి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నస్పూర్ మండల సమితి ఆధ్వర్యంలోదసింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకొని ఉన్న స్థలాలను రెవెన్యూ కు అప్పగించి జీవో నెంబర్ 76 ప్రకారం శ్రీరాంపూర్ లోని హిమ్మత్ నగర్ భగత్ సింగ్ నగర్ సుందరయ్య నగర్ కృష్ణ కాలనీ గుడిసెల వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నస్పూర్ MRO కార్యాలయం వద్ద ధర్నా చేసి MRO సంతోష్ కి మెమొరాండం ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం మండల కార్యదర్శి జోగుల మల్లయ్య CPI జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నస్పూర్ మండల పరిధిలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 తో ఇండ్ల పట్టాలు అందజేసింది ఇంకా అందరి వారు చాలామంది ఉన్నారు వారందరికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి స్థలాలను రెవెన్యూ అప్పగించి పట్టాలు ఇవ్వని వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అదేవిధంగా 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరుతున్నాం గృహలక్ష్మి, మహాలక్ష్మి, యువ వికాసం, ఆరోగ్య భద్రత, చేయుత పథకం ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది. వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం. గృహ




జ్యోతి పథకం 6 గ్యారంటీలు దరఖాస్తు చేసుకున్న వారి ఆన్లైన్లో సరిగా నమోదు చేయక చాలామంది గృహజ్యోతి పథకానికి దూరంగా ఉన్నారు అది పూర్తిగా ప్రభుత్వ అధికారుల వైఫల్యం వెంటనే ఆన్లైన్లో గృహజ్యోతిక పథకానికి అందర్నీ అర్హులని చేయాలని కోరుతున్నాము.

1)సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి.
2)6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేయాలి.
3)చేయూత పథకం 4 వేల పెన్షన్ ,10 లక్షల ఆరోగ్య బీమా అమలు చేయాలి.
4)గృహజ్యోతి పథకం కు దరఖాస్తు చేసుకున్న ఆన్లైన్లో లేవని ఉచిత విద్యుత్ అమలు కాని వారికి ఆన్లైన్ ఓపెన్ చేయాలి.
5)అర్హులైన వారందరికీ షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.
6) మహాలక్ష్మి కింద మహిళలకు 2500 ఇవ్వాలి.500 కి గ్యాస్ ఇవ్వాలి.
7) అర్హులైన వారందరికీ రేషన్ కార్డ్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు (FSC) ఇవ్వాలి.

పై సమస్యలను పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట, చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూజారి రామన్న, కొట్టే కిషన్ రావు, కొత్తపల్లి మహేష్, ఎలవేన సారంగపాణి మండల నాయకులు తంగలపల్లి సురేష్,మొగురం రాకేష్, కోడి వెంకటేశం, రంగు రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంప్

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**
ఆర్థిక చేరికలు లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో స్యాచురేషన్ క్యాంపులను సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బ్యాంకుల మేనేజర్లతో కలిసి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డి.ఎఫ్.ఎస్.) ఆదేశాల ప్రకారం ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంపులను దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, అర్హులైన వారు భీమా పథకాలలో చేరాలని, ఉపాధిహామీ పథకం కార్మికులకు ప్రధానమంత్రి ఎస్.బి.వై. భీమా చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరవడానికి



అవకాశం కల్పించడం జరిగిందని, ఈ ఖాతాలతో ఎ.టి.ఎం.ల ద్వారా 2 లక్షల ప్రమాధ భీమా రక్షణ కల్పించడం జరుగుతుందని, పి.ఎం.ఎస్.బి.వై. లో 20 రూపాయల వార్షిక ప్రీమియంతో ప్రమాద మరణానికి 2 లక్షల భీమా, పి.ఎం.జె.జె.బి.వై. లో 436 రూపాయల వార్షిక ప్రీమియంతో సహజ మరణానికి 2 లక్షల భీమా, ఎ.పి.వై. నెలవారి పెన్షన్ పథకంలో నెలకు 1 వేయి రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు పెన్షన్ (వయస్సు ఆధారంగా ప్రీమియం) పొందవచ్చని తెలిపారు. ఆర్.బి.ఐ. మార్గదర్శకాల ప్రకారం ప్రతి 2, 8, 10 సంవత్సరాలకు కె.వై.సి. అప్డేట్ చేసుకోవాలని, బి.సి. పాయింట్లు, బ్యాంక్ శాఖలు, ఎ.టి.ఎం., ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్-కె.వై.సి. చేసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రత అవసరమని, బ్యాంకింగ్, వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత ఓ.టి.పి., పాస్వర్డ్, ఎ.టి.ఎం. పిన్ ఎవరితో పంచుకోవద్దని తెలిపారు. రైతులకు, వ్యాపారులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 50 లక్షల రూపాయల రుణం చెక్కును అందజేశారు. హాజీపూర్కు చెందిన బ్యాంక్ ఖాతాదారు కంకుల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా పి. ఎం. జె.జె.బి.వై. భీమా పథకంలో



సభ్యుడు కావడంతో 2 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని నామినీ కంకుల పోచయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ, ఎ.పి.ఎం. రాజన్న, బ్యాంక్ అధికారులు అభిమన్యు, సతీష్, సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలి.

- సీజనల్ వ్యాధులైన, డెంగ్యూ, మలేరియా, బారిన పడకుండా బస్తీలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.
- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన టిడిపి నాయకులు.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 30**
బెల్లంపల్లి పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన మంచినీరు అందించాలని, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, బారిన పడకుండా, బస్తీలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని బెల్లంపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు టి, మణి రామ్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో వార్డులకు అడా ప్రాజెక్టు నుండి వచ్చే నీటిని డైరెక్ట్ గా సరఫరా చేస్తున్నారని, ఆ నీటిలో నాచు, మురికి, అపరిశుభ్రమైన మీరు సరఫరా అవుతుందని, వెంటనే అధికారులు చర్యలు తీసుకుని స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వివిధ వార్డుల్లో కుక్కలు, కోతులు, పట్టణంలో నిత్యం ఏదో ఒక వార్డులో ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని, కోతుల, కుక్కల బారి నుండి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలు సీజనల్ వ్యాధులైన, డెంగ్యూ, మలేరియా, వంటి విష జ్వరాల బారిన



పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారులు వెంటనే స్పందించి త్రాగేందుకు గోదావరి నుండి మంచి నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే సైతం వెంటనే చర్యలు తీసుకొని అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, లేనిచో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, ఆర్, గంగాధర్ గౌడ్, గైన తిరుపతి, మేకల రాజయ్య, కన్నూరి శ్రీనివాస్, ఎండి సుభాన్, మసాడి గోపాల్, పులిపాక రాములు, బి.సత్యనారాయణ, ఎండి అస్గర్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మనపెంటలో వైద్య శిబిరం

**- మున్ననూర్ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ సుధాకర్**





**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 30:**
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అటవీ ప్రాంతంలో కొమ్మనపెంట కొల్లంపెంట రెండు చెంచు కుగ్రామాలలో 32 చెంచు కుటుంబాలు నివసిస్తున్నాయి ఇట్టి చెంచు గిరిజన కుటుంబాల ఆరోగ్య దృష్ట్యా ముందు జాగ్రత్తగా వర్షాకాలంలో కాలాంతర వ్యాధులు ప్రబలకుండా మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించమని మన్ననూరు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిచ్చే తల్లులు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలకు వ్యాధుల నుండి రక్షణగా రోగనిరోధక శక్తిని పెంచడానికి టీకాలు ఇచ్చారు. ఇందులో భాగంగా టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా వ్యాధుల నుండి రక్షించుకోవడానికి తగిన మాత్రలు అందించారు. వాతావరణ మార్పుల కారణంగా వ్యాధులు రావడానికి అవకాశం ఉందని తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సుధాకర్ తెలిపారు. గ్రామానికి దగ్గరలో ఎలాంటి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని గిరిజనులకు సూచించారు ఒకవేళ నీరు నిల్వ ఉంటే బ్లీచింగ్ పౌడర్ లాంటివి వేసి దోమలు అభివృద్ధి కాకుండా నివారించుకోవాలని అన్నారు తినే ఆహార పదార్థాలు వేడివేడిగా వండుకొని తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్య అధికారి డాక్టర్ జాన్సన్ పీఎం జన్మాన్ వైద్యాధికారి డాక్టర్ మోహన్ పాల్, స్టాఫ్ నర్స్ కావ్య ల్యాబ్ టెక్నీషియన్ రాజు ఏఎన్ఎం చంద్రకళ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం పెంచిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 30:**
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడంలో వేగం పెంచామని ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని గ్రామ కార్యదర్శి భీముడు తెలిపారు గ్రామానికి మంజూరైన 55 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం చెప్పిన రూల్స్ పాటించి ఇంటి నమూనా ప్రకారం ముగ్గులు పోయిస్తున్నానని ప్రతి ఇంటి వద్ద స్వయంగా వెళ్లి ఇంటి నమూనాను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముగ్గులు పోసి ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శంభో వెంకటరమణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ పాలకులు సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఇల్లు లేని వారికి ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఒక్కరికి ఇల్లు రేషన్ కార్డ్ ప్రభుత్వ ఆదేశాలు మేరకు అందజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహీం మార్కెట్ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శివాజీ సత్యనారాయణ రాజు నాయక్ సైదులు కిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దోబూచులాట

**- కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వినోద్**

**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో భాజపా, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ఈ విషయంలో రెండు పార్టీలు ఇంకా మోసం చేయాలని చూస్తున్నాయని అన్నారు. ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అనుకుంటే గంటలోపు బిల్లుకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. శాసనసభ, మండలి బిల్లు ఆమోదించిన అంశంపైనే ఆర్డినెన్స్ సాధ్యం కాదని.. కాంగ్రెస్, భాజపాలు బీసీలను ఎందుకు మోసం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, చట్టసవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేరిస్తేనే న్యాయపరమైన రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రైవేట్ బిల్లు పె-÷-టటొ-చ్చు కదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అడగరు, మోదీ చేయరు, అన్నట్లు- కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 243ఉలోని ఈ క్లాజ్‌కు సవరణ చేసినా కూడా బీసీ రిజర్వేషన్లు సాధ్యమవుతుందని వినోద్ తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉండి ధర్నాలు అంటూ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని, రాహుల్ గాంధీతో కలిసి వెళ్లి మోదీని అడగాలని సీఎం రేవంత్‌కు సూచించారు. భాజపాకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ హయాంలో ఆమోదించిన, రేవంత్ రెడ్డి హయాంలో ఆమోదించిన బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బిజెపి కూడా తన చిత్తశుద్దిని చాటుకోవాలని అన్నారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టు-కున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద 40 కిలోల గంజాయి ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకొని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి భారత్‌లోని వివిధ ప్రాంతాలకు నేరుగా విమాన సర్వీసులున్నా.. అనుమానం రాకుండా ఉండేందుకు ఆమె బ్యాంకాక్ నుంచి దుబాయ్ మీదుగా భారత్‌కు వచ్చినట్లు- అధికారులు తెలిపారు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# సింధునదిలో పడ్డ ఆర్మీ బస్సు

**శ్రీనగర్,జూలై30( వెలుతురు):**
జమ్ము కశ్మీర్ లోని గండేర్‌బల్ జిల్లాలో కుల్లాన్ వద్ద బుధవారం ఇండో టిబెటన్ బార్డర్ కు చెందిన బస్సు అదుపు తప్పి సింధు నదిలో పడిపోయింది. ఐటీబిపి కి చెందిన జవాన్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. బస్సులో ఉన్న ఐటిబిపి అధికారులంతా ప్రమాదం నుంచి బయటపడ్డారని అధికారులు చెప్పారు. అయితే బస్సులో ఎందరు ఉన్నారో తెలియలేదు. గాయపడిన డ్రైవర్‌ను సమీప ఆస్పత్రికి తరలించారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ తూప్రాన్ జూలై- 30 వెలుతురు :**
మెదక్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు. మనోరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు, యువత కంపెనీలలో పనిచేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు. చెక్ పోస్టు ఏర్పాటు చేసి రవాణాను అడ్డుకొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్ పంట సాగు చేయలేని సాగుకు యోగ్యంలేని ప్రదేశాల్లో ఎక్కువగా గంజాయి పండించే అవకాశం ఉందని అటువంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికల సమర్పించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో గతంలో గంజాయి పండించే సరఫరా చేసిన వాటిపై నిఘా పెంచాలన్నారు. సీజ్ చేసిన డ్రగ్స్ ప్రాధాన్యత క్రమంలో డిస్పోస్ చేయాలన్నారు. చికెన్ సెంటర్స్, పాఠశాలలు, హాస్టల్ బిల్డింగ్స్ లలో సెలవు దినాల్లో యువత డ్రగ్స్ వాడే అవకాశం ఉన్నందున వాటిపై నిఘా పెంచాలన్నారు. తండాలు రిమోట్ ఏరియాలలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. జిల్లాలో అన్ని మద్యం షాపులలో 18 సంవత్సరాలు నిండని వారికి మద్యం అమ్మ రాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయి అభివృద్ధి కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ నిషేధిత డ్రగ్స్ ను అమ్మకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న వైన్ షాపులు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్ వాడినా కలిగి ఉన్న కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పోలీస్ యంత్రాంగం నిరంతర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

**- ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం**

**- సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా**


**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**




**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు-ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నటి నందినీ కశ్యప్ కారు ఢీకొని విద్యార్థి మృతి

**- హిట్ అండ్ రన్ కేసులో నటి అరెస్ట్**



**గౌహతి,జూలై30( వెలుతురు):**
హిట్ అండ్ రన్ కేసులో ప్రముఖ నటి అరెస్టయ్యారు. ఈ ఘటన అస్సాం రాష్ట్రం గువాహటిలో చోటు- చేసుకుంది. అస్సామీ నటి నందిని కష్యప్ 120 కిలోమీటర్ల కంటే వేగంతో కారు నడుపుతూ ఓ విద్యార్థిని ఢీ కొట్టింది. దీంతో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గువాహటి పోలీసులు నటిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జులై 25న తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో నందిని కష్యప్ కారు నడుపుకుంటూ వెళ్తోంది. షూటింగ్‌ను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. గువాహటిలోని దఖింగావ్ ప్రాంతంలో ఆమె కారు 21 ఏళ్ల విద్యార్థిని ఢీ కొట్టింది. బాధితుడు గువాహటి మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్ట్-టైమ్‌గా పనిచేస్తున్న నల్బరి పాలి-టె-క్నిక్ విద్యార్థి సమియుల్ హక్‌గా గుర్తించారు. ఈ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే, గాయపడిన విద్యార్థికి సాయం చేసేందుకు కూడా నటి ముందుకు రాలేదు. ప్రమాదం అనంతరం కారు ఆపకుండా వెళ్లిపోయినట్లు- ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో కొందరు పారిశుద్ధ్య కార్మికులు నటి కారును వెంబడించగా.. కహిలిపారాలోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద గుర్తించారు. అక్కడ ఆమె తన ఎస్‌యూవీ కారును దాచేందుకు ప్రయత్నించినట్లు- వారు ఆరోపించారు. ఈ క్రమంలో నటికి, కార్మికులకు మధ్య ఘర్షణ చోటు- చేసుకుంది. ఇక ఈ ప్రమాదంలో గాయపడిన బాధిత విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నటి కారును సీజ్ చేశారు. నటిని విచారించగా.. ఈ కేసులో తన ప్రమేయాన్ని తోసిపుచ్చినట్లు- తెలిసింది. ఈ మేరకు ఆమెను నిన్న రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు- గువాహటి పోలీస్ డీసీపీ జయంత సారథి బోరా తెలిపారు. నటిని స్థానిక కోర్టులో హాజరుపర్చనున్నట్లు- వెల్లడించారు.

## కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్,జూలై30( వెలుతురు):**
జమ్ముకశ్మీర్ లోని పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హతమార్చిన రోజుల వ్యవధి లోనే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఆపరేషన్‌కు శివశక్తి అని కోడ్ పేరు పెట్టారు. ఎదురు కాల్పుల్లో మృతి చెందినవారిని లష్కరే తొయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. దేగ్వార్ సెక్టార్‌లో మల్దీవాలన్ ఏరియాలో మంగళవారం రాత్రి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తుల కదలికలను గుర్తించినట్టు- భద్రతా బలగాలు పేర్కొన్నాయి. బుధవారం ఉదయం ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించ గానే ప్రతిఘటనగా తాము కాల్పులు చేపట్టామని భద్రతా దళాలు పేర్కొన్నాయి. బుధవారం ఆ ప్రాంతం గాలించగా ఉగ్రవాదుల మృతదేహాలు బయటపడ్డాయని చెప్పారు. మూడు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని , ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది ‘ అని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టు-బెట్టినట్టు- జమ్ముకశ్మీర్ డీజీపీ నళినీ ప్రభాత్ ధ్రువీకరించారు.

## మహిళల పేదరిక నిర్మూలనకు కృషి

**- సెర్ప్ ద్వారా పలు కార్యక్రమాలు అమలు**




**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
మహిళల పేదరికం నిర్మూలించేందుకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని మంత్రి సీతక్క అన్నారు. మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించామని, వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. మహిళా సంఘ సభ్యురాళ్లకి రూ.10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల రుణ బీమా కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదని, అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సర్వీస్ అథారిటీ- సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, అదనపు డిజి మహేష్ భగవత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు మానవ అక్రమ రవాణాపై పోరాడుతున్న ప్రముఖులను మంత్రి సన్మానించారు.

# నిండుకుండలా నాగార్జునసాగర్

**- 26 గేట్లు ఎత్తి నీటి విడుదల**

**నాగార్జునసాగర్,జూలై30( వెలుతురు):**
నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.

# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ



**చెన్నై,జూలై30( వెలుతురు):**
ప్రముఖ సినీ నటి, భాజపా నాయకురాలు ఖుష్బూ సుందర్‌కు భాజపాలో ముఖ్యమైన పదవి దక్కింది. త్వరలో తమిళనాడు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీపరంగా ఆమెకు కీలక పదవిని కట్టబెట్టారు. తమిళనాడు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఆమె నియమితులయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర వర్గాన్ని నియమించినట్లు- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14మంది నియమితులు కాగా.. ఈ జాబితాలో ఖుష్బూ సుందర్‌కు చోటు దక్కింది. అలాగే, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, రాష్ట్ర కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నయనార్ నాగేంద్రన్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసుకున్నారు. ఖుష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, భాజపా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యురాలిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటికి తోడు ఈ పదవి అదనంగా నిర్వహించనున్నారు.

# సింధు జలాల నిలిపివేత యదాతథం

**- పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు అమలు చేస్తాం**

**- రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ,జూలై30( వెలుతురు):**
పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టు-గా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్‌ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

# ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

**- ఇప్టపి వరకు 43 ఓటిటి వేదికలను బ్లాక్ చేసాం**

**- లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్**

**న్యూఢిల్లీ,జూలై30( వెలుతురు):**



ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడాన్ఇన కేంద్రం సమర్థించింది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసరం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా.. ఇప్పటివరకు 43 ఓటీటీ- వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ- ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించినట్లు- పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీ-టీలపై సంబంధిత మంత్రిత్వశాఖలతో సంప్రదింపుల అనంతరం నిషేధం విధించినట్లు- తెలిపారు. ఓటీ-టీ- యాప్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కం-టె-ంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఓటీటీ- వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని తెలిపారు. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని సూచించిన మంత్రి.. ఇది ఐటీ- చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే జరగాల్సి ఉంటుందన్నారు. పిల్లల వయస్సుకు తగని రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రించేందుకు తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఆయా వేదికలకు సూచించారు.

# జడ్చర్ల బైపాస్‌కు గడ్కరీ ఓకే

**మహబూబ్ నగర్,జూలై30( వెలుతురు):**
జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపి డికె అరుణ కలిశారు.ఎంపి డికె అరుణతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు ఆవశ్యకతను కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేలు, ఎంపి వివరించారు. జడ్చర్ల బై పాస్ రోడ్డు మంజూరు చేస్తామని, దీనికి సంబంధించిన డిపిఆర్ ను స్టడీ చేసిన అనంతరం బడ్జెట్ లో రోడ్డుకు నిధులు కేటాయిస్తామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

# దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యం

**- ఎస్సీ కమిషన్ చైర్మన్ చైర్మన్ కెఎస్ జవహర్**

**అమరావతి,జూలై30( వెలుతురు):**
దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ- కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ- కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ- కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్‌గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అ÷-లపై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ- పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తింగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ- కేసులు వస్తున్నాయన్నారు.

# సింగపూర్‌లో బిజీగా చంద్రబాబు

**- వివిధ సంస్థలతో వరుస భేటీలు**

**- పెట్టుబడులకు పలు సంస్థల ఆసక్తి**

**అమరావతి,జూలై30( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో నాలుగో రోజున వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టె-మసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సీఎం చంద్రబాబు బృందం భేటీ-అయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు బృందం చర్చించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటు-కు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో



కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు తెలిపారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు మాట్లాడారు. ఏపీలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖుత వ్యక్తం చేశారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమాలోచనలు చేశారు సీఎం చంద్రబాబు. వివిధ ప్రాజెక్ట్‌ల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఞూఃఇఈ ప్రతినిధితో చర్చించారు. ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్య ఆరోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేష్ ఖన్నా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేష్ ఖన్నా హామీ ఇచ్చారు.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

**- హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు**

**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని



బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్లు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

# ఎపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

**- సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత**

**- 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్**

**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు



ఉన్న 12 అట్ట పె-÷-టటె-లను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు- సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్లు- తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవా రుజామున హైదరాబా ద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు- అంగీకరిం చారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం దంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

# అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు

**- జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు**

**- లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు**

**- వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు**

**- బ్రిటీషర్లకు..మీకు తేడా లేదు...**
**వారికి పట్టిన గతే మీకూ పడుతుంది**

**- వైకాపా నేత మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు**

**అమరావతి,జూలై30( వెలుతురు):**
అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు.



బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టు-కోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్ కుటు-ంబంతో పాటు- ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళు మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు-కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్లు వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు. అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు- అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు- 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు-. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు- వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉంచుతారా. మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు- పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉన్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళు_న్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.

వెలుతురు

cinema





# విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల

విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ– ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు– కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ– లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

# మరోమారు రష్మిక-విజయ్ కాంబో

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు– తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు– వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






# ఉస్తాద్, ఓజీలను పూర్తి చేసే పనిలో పవన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు– బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు– ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్–టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 40 కోట్లు రాబట్టిన సూరి మూవీ ..

# ఇప్పుడు ఓటీటీలో!

కమెడియన్స్ హీరోలుగా మారడమనేది చాలా కాలం నుంచి వస్తున్నదే. అలా తమిళంలో సంతానం తర్వాత హీరోగా మారిన స్టార్ కమెడియన్ ఎవరైనా ఉన్నారా అంటే అది 'సూరి' అనే చెప్పాలి. కాస్త నల్లగా .. బక్కపలచగా కనిపించే సూరి, హాస్యాన్ని బాగా పండిస్తాడు. కొన్ని పాత్రలలో ఎమోషన్స్ ను కూడా గొప్పగా పలికించి షాక్ ఇచ్చాడు. అలాంటి సూరి 'విడుదలై' సినిమాతో హీరోగా మారాడు. ఆ సినిమా ఆయనకు భారీ హిట్ ను అందించింది. అప్పటి నుంచి సూరి కథానాయకుడిగా కథలు రాయడం మొదలైంది. అలా ఆయన హీరోగా రూపొందిన మరో సినిమానే 'మామన్'. ప్రశాంత్ పాండ్యరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ ఏడాది మే 16వ తేదీన థియేటర్లకు వచ్చింది. చాలా తక్కువ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టడం విశేషం. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ వైపు నుంచి ఆడియన్స్ ను పలకరించడానికి రెడీ అవుతోంది.ఆగస్టు 8వ తేదీ నుంచి ఈ సినిమా 'జీ 5'లో స్ట్రీమింగ్ కానుంది. కథ విషయానికి వస్తే, ఇన్బా కి గిరిజ అనే చెల్లెలు ఉంటుంది. ఆమె అంటే అతనికి ప్రాణం. ఆమె కొడుకు 'లడ్డూ' అంటే ఎంతో ఇష్టం. మేనమామ దగ్గర 'లడ్డూ'కి ఎంతో చనువు ఉంటుంది. ఇన్బాకి ఫ్యామిలీ పట్ల గల ప్రేమను చూసే, రేఖ అతనిని ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది. అయితే ఫ్యామిలీ పట్ల అతను చూపించే ఆ ప్రేమనే, పెళ్లి తరువాత రేఖకి మైనస్ గా అనిపిస్తుంది. ఫలితంగా ఏం జరుగుతుంది? అనేదే మిగతా కథ. ఇతర ముఖ్యమైన పాత్రలలో ఐశ్వర్య లక్ష్మి .. స్వాసిక .. మాస్టర్ ప్రగీత్ కనిపిస్తారు.

# హిందీ చిత్రాల గురించి పెద్దగా తెలియదు: మురుగదాస్



వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడంలో ముందుంటారు దర్శకుడు మురుగదాస్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హిందీ సినిమాల విషయంలో తనకు ఏమీ తెలియదని అన్నారు. ఈ విషయంలో తాను దివ్యాంగుడనని ఒప్పుకున్నారు. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా ఇటీవల వచ్చిన 'సికందర్' ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. భాష విషయంలో తాను కొంత గందరగోళానికి గురైనట్లు– తెలిపారు. నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్ట్‌లు చేయడం నాకు సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో డైలాగులు, వైరలయ్యే క్యాప్షన్‌లపై నాకు అవగాహన ఉంటుంది. యువతకు ఏం నచ్చుతుందో తెలుస్తుంది. ఇతర భాషల విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. నా స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లేలపై మాత్రమే ఆధారపడాలి. తెలుగులో కొంతవరకూ ఫర్వాలేదు. కానీ, హిందీ విషయంలో నాకు ఏమీ అర్థం కాదు. నేను స్క్రిప్ట్ ఇస్తాను. దాన్ని వాళ్లు ఇంగ్లిష్‌లోకి తర్వాత హిందీలోకి అనువదిస్తారు. నేను రాసుకున్న సన్నివేశంపై నాకు ఒక ఆలోచన ఉంటుంది. కానీ, తెరకెక్కించే సమయానికి డైలాగుల విషయంలో గందరగోళం ఏర్పడుతుంది. అందుకే హిందీ చిత్రాలకు వర్క్ చేసే సమయంలో నేను దివ్యాంగుడిని అవుతానని మురుగదాస్ వివరించారు. శివ కార్తికేయన్ – మురుగదాస్ కాంబోలో పాన్ ఇండియా స్థాయిలో 'మదరాసి' తెరకెక్కుతోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటు–న్న ఈ మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయనున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.

# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది.



సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు–బాటు– అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి – సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు.

# రఘువంశీ స్టోరీ ఆధారంగా... హనీమూన్ ఇన్ షిల్లాంగ్ మూవీ




మేఘాలయలో హనీమూన్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా తీయనున్నారు. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే సినిమా తీసేందుకు తాము ఆమోదం తెలిపామని రాజా రఘువంశీ కుటుంబసభ్యులు చెప్పారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ డైరెక్షన్‌లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో సినిమా తెరకెక్కనుంది. షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు– చేస్తున్నట్లు– నింబావత్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 80 శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20 శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తామని తెలిపారు. అయితే నటీ–నటు–ల వివరాలను ఆయన ఇంకా వెల్లడించలేదు. ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ ఈ ఏడాది మే 11న సోనమ్ రఘువంశీని వివాహం చేసుకున్నాడు. కొత్త దంపతులు హనీమూన్ కోసం మే 20న మేఘాలయ వెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ కనిపించకుండా పోయారు. పదకొండు రోజుల తర్వాత పోలీసులు రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపుర్‌లో రోడ్డు పక్కన డాబా వద్ద సోనమ్ రఘువంశీ ప్రత్యక్షమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేస్తే తప్పించుకుని వచ్చానని పోలీసులకు తెలిపింది. అయితే విచారణలో సోనమ్ రఘువంశీ తన ప్రియుడితో కలిసి భర్త రాజా రఘువంశీని హత్య చేసిందని తేలింది. ఈ హనీమూన్ మర్డర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# బెట్టింగ్ యాప్‌ల కేసు ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్



**హైదరాబాద్,జూలై30( వెలుతురు):**
బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

# నిధులు దారిమళ్లించిన జగన్- అచ్చన్న

**విజయవాడ,జూలై30( వెలుతురు):**
జగన్ హయాంలో రైతులకు రూపాయికే బీమా అమలు చేస్తామని జగన్ మూడేళ్ల పాటు- ప్రీమియం ఎగ్గొట్టారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అసెంబ్లీలో బీమా చెల్లించామని అబద్ధాలు చెప్పడమే కాకుండా.. జీవో కూడా లేకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. బుధవారం విజయవాడలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రూ.3,138 కోట్ల బీమా బకాయిలు పెండింగ్‌లో ఉండేందుకు కారణం అప్పటి ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడమేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బీమా పథకం మళ్లీ మొదలుపెట్టామని చెప్పారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ. 3,156 కోట్లు- జమ చేస్తామని తెలిపారు. పులివెందుల రిజర్వాయర్ నీటిని రైతులకు కాకుండా తన బంధువుల కంపెనీలకు జగన్ మళ్లించారని అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సునామితో భారీగా ఎగిసిపడ్డ అలలు

**- తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు**

**- జపాన్ తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసిన అధికారులు**

**మాస్కో,జూలై30( వెలుతురు):**
సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయిచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ- మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి 30 ఏళ్లు పడుతుందని అంచనా. ఈ అణుజలాల్లో ట్రీటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

## తప్ప లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న

**న్యూఢిల్లీ,జూలై30( వెలుతురు):**
నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.



# ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

**- మొత్తం 70 గేట్లను ఎత్తిన అధికారులు**

**విజయవాడ,జూలై30( వెలుతురు):**
కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోవడంతో.. ప్రకాశం బ్యారేజీ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది .. అయితే, అంతకంతకు నీటి ప్రవాహం పెరుగుతుండడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు.. ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరుగుతోన్న నేపథ్యంలో.. మొత్తం 70 గేట్లను అధికారులు ఎత్తివేశారు.. అందులో 15 గేట్లను 2 అడుగుల మేర, మిగతా 55 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి నీటిని వదులుతున్నారు.. బ్యారేజీ నీటిమట్టం 12 అడుగులకు చేరగా.. ప్రమత్తమైన అధికారులు.. బ్యారేజీ కెపాసిటీ- 3.07 టీఎంసీలు దాటకుండా జాగ్రత్త పడుతున్నారు.. సముద్రంలోకి 60,875 క్యూసెక్కుల నీరు వెళ్తుండగా.. కృష్ణా తూర్పు కాలువకు 10,207 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ కాలువకు 5527 క్యూసెక్కుల నీరు.. గుంటూరు ఛానెల్ కు 200 క్యూసెక్కుల నీరు.. ఇలా మొత్తం ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 72,909 క్యూసెక్కులుగా ఉంది.. అంటే.. ఇన్‌ఎ÷-లో రూపంలో వస్తున్న నీటిని మొత్తం.. అదే తరహాలో బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.









Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com